**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 12 జులై 2025 పేజీలు : 8 వేల : 2.00

## కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారికి బిగ్ అలర్ట్
# రేవంత్ సర్కార్ కీలక ప్రకటన



తెలంగాణలో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. ఈ క్రమంలోనే.. రేవంత్ సర్కార్ కొత్తగా మంజూరైన వారికి రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ నెల 14న జరుగనుంది. దీంతో తెలంగాణలో 11.3 లక్షల మంది పేదలకు లబ్ధి చేకూరనుంది. వీటితో రేషన్ కార్డుల సంఖ్య తెలంగాణలో 94.72 లక్షలకు చేరింది. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తుంగతుర్తిలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎప్పుడైనా తెల్లరేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే 13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. కాగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తుంగతుర్తితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అదే రోజు ప్రారంభం కానుంది. ఆయా జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే.. కొత్తగా రేషన్ కార్డు కోసం అప్లై చేసిన వారికి కూడా అధికారులు పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మంజూరు చేస్తారని పేర్కొంటున్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్షలు,
# 24 మందికి జరిమానాలు



**వేములవాడ జులై 11 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/- రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గరికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



కరీంనగర్ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనవద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళల%ఎబ% కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## లోటస్ పాండ్ పాఠశాలలో ఘనంగా
# బోనాల పండుగ వేడుకలు



**జమ్మికుంట,జూలై11( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని లోటస్ పాండ్ పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీనవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆప్యాయతలను చూపిస్తున్నారని అన్నారు. బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతని సంపత్ రావు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల పాటలపై నృత్యాలు అందరినీ ఆకర్షింపచేశాయి. విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఎన్నికల్లో బీసీలకు 42 % క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవటం ఎమ్మెల్సీ కవితక్క దశల వారి పోరాటమే



**కొత్తగూడెం, జులై 11(మనవార్త)**
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ఏదైతే ఉందో 42% స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పిస్తామని దానిని అమలు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎంఎల్సి కవితక్క గత సంవత్సరం కాలం నుండి, దశల వారి పోరాట ఫలితంగానే, కాంగ్రెస్ ప్రభుత్వం , దిగివచ్చి, నిన్న క్యాబినెట్ నిర్ణయం చేయడం జరిగిందని. తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, డి వీరన్న, అన్నారు. ఈరోజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యుల సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు వచ్చిన సందర్భంగా అపూర్వ స్వాగతం పలికి ఆదరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలు, అన్ని రకాలుగా విద్యాపరంగా ఉద్యోగాలపరంగా రాజకీయపరంగా ఆర్థిక పరంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని దీనికి ప్రధాన కారణం ఈ ఈ దేశంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు వచ్చిన తర్వాత 56 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, బీసీలు వెనకబడుతనానికి వారిని మోసగిచ్చింది కాంగ్రెస్ పార్టీని ఇప్పటికైనా అది గుర్తించి కవితక్క వెంటపడి చేసిన పోరాటానికి దిగొచ్చిన ప్రభుత్వం అనివార్యంగా 46% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించడానికి ముందుకు వచ్చిందని, ఆయన అన్నారు ఇది ముమ్మాటికి కవితక్క పోరాట ఫలితమే అని మరోసారి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో శివ నాయక్, సురేష్ హరికృష్ణ రాంబాబు ముజాహిద్, గిరి శివ రాంబాబు కృష్ణ సంజు తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్ల భూమి కబ్జాకు కుట్ర




**-మా సంఘం జోలికొస్తే తాటతీస్తాం...**
**-కేయూ బీఆర్ఎస్వీ హెచ్చరిక**
**-19న యూనివర్సిటీ బందుకు పిలుపు**
**-బీఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్**

**హనుమకొండ జులై 11(మనవార్త ప్రతినిధి):**కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ నందు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పత్రికా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, ఇంచార్జ్ జెట్టి రాజేందర్ మాట్లాడుతూ గత 20 రోజులుగా కాకతీయ యూనివర్సిటీలో ఉద్రిక్తత వాతావరణం నెలకొందని, యూనివర్సిటీ భూముల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేయూ భూములను కేటాయిస్తూ పాలకమండలి,వీసీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీలోని అన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపడుతున్నాయని వివరించారు. కే యూ భవిష్యత్తు అవసరాలకు భూములు ఉండాలని,యూనివర్సిటీలో చదువుకునే 90 శాతం విద్యార్థులు ఎస్సీ ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులే అని, రానున్న 20 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త కోర్సులు కొత్త ఇన్నోవేషన్,ఈక్వేషన్స్ సెంటర్స్ ను నెలకొల్పడానికి భూ అవసరాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఒకటి,రెండు విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని వారి చేత తప్పుడు ప్రకటన చేపిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో 100 కోట్ల భూమి కబ్జా కు చేసే కుట్ర జరుగుతుందని, ఆ ప్రాంతంలోనే విద్యార్థులకు అవసరమయ్యే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వి నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు,వీసీ,పాలకమండలి తన నిర్ణయం మార్చుకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ గంద్రకోట రాకేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి,కంది కొండ తిరుపతి,కమలేష్,యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్,రాచూరి రాజేష్, మసూద్,హరి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేసిన వ్యవసాయ విద్యార్థులు



**జమ్మికుంట, జులై 11( మన వార్త ప్రతినిధి):** మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ అగ్రికల్చర్ సైన్సెస్ను హైదరాబాద్ అగ్రికల్చర్ విద్యార్థులు కేవీకే లో ట్రైనింగ్ కోసం వచ్చిన విద్యార్థులు శుక్రవారం మోత్కులగూడెంలో భూసార పరీక్షలు చేశారు. అదేవిధంగా భూసార పరీక్షలు చేయడం కొరకు కేవీకే నందు సాయిల్ టెస్ట్ కిట్లు ఇవ్వడం జరుగుతుందని రైతులు ఏ ఇంజనీర్ తోటి సంబంధం లేకుండా డైరెక్ట్ గా భూసార పరీక్షలు రెండు నిమిషాలలో చేసుకోవచ్చని రైతులకు ఇప్పుడు ఏ పంటలు వేయాలో వాటికి ఎరువులు ఎంత వేయాలి అని అవగాహన కల్పించారు. విద్యార్థులు వి. సురేఖ రెడ్డి, జి. జిమౌనిక యాదవ్, జె. స్నేహ, కే సాయి స్నేహిత రైతులు ఉన్నారు.

## నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



**హనుమకొండ జులై 11(మనవార్త ప్రతినిధి):**నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు,రెండు పడక గదుల ఇళ్లు,కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి రెవెన్యూ,మున్సిపల్,గృహ నిర్మాణ,ఆర్ అండ్ బీ,సాగునీటిపారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలన్నారు. అధికారులు,గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు,ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన వివరాలను,ఇప్పటివరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగునీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,హౌసింగ్ పిడి రవీందర్,ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, హనుమకొండ,కాజీపేట తహసీల్దారులు రవీందర్ రెడ్డి, భావు సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**నిజాంపేట జులై 11**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)** వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నిజాంపేట మండలం రాంపూర్, నగరం గ్రామాలలో కలెక్టర్విస్తృతంగా పర్యటించి ఫ్రైడే డ్రై డే పరిసరాల పరిశుభ్రత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ నాగారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు ఈ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం లబ్ధిదారులు ప్రారంభించడం జరిగిందని శుభ పరిణామంగా పేర్కొన్నారు జిల్లావ్యాప్తంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించి వివిధ దశలలో నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. లబ్ధిదారులకు ఇల్లు ప్రారంభించి బేస్మెంట్ స్థాయి పూర్తి చేసిన పక్షంలో అత్యంత పారదర్శకంగా వారం రోజుల్లో లబ్ధిదారుల ఎకౌంట్లో 1 లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని వివరించారు. పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకు జూన్ మాసం వరకు జీతాలు జమ చేయడం జరిగిందని ఉత్సాహంగా సేవలు అందిస్తున్నారని వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఆర్ ఐ ప్రీతి, ఎంపీఓ ప్రవీణ్, హౌసింగ్ ఏఈ సంధ్య, పంచాయతీ కార్యదర్శులు హరీఫ్ హుస్సేన్, రాము, చంద్రహాస్, ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ స్వప్న, రాంపూర్ మాజీ సర్పంచ్ రజిత లక్ష్మణ్ గౌడ్, రవి నాయక్, దేవేందర్ నాయక్, శంకర్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 11(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్ణయాలు,బలోపేత అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజవర్గల ఇంచార్జ్ లు,అబ్సర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి,దుర్గం భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల విధులు ఓటర్ జాబితా తయారీపై శిక్షణ తరగతులు నిర్వహించిన అధికారులు...




**చిన్న శంకరంపేట**
**జులై 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందవచ్చునని తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో స్థానిక తహశీల్దార్ మాలతి ఆధ్వర్యంలో జాతీయ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధులు, ఓటర్ జాబితా తయారీ, ఎన్నికల దరఖాస్తు ఫారాల సమస్యలపై, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్స్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మెదక్ ఆర్డిఓ రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి యువతి యువకులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల మూడవ తేదీ నుండి నేటి వరకు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, రాబోయే ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు, ఎన్నికలకు సంబంధించిన చట్టపరమైన విషయాలను బూత్ లెవెల్ అధికారులకు ఆమె తెలిపారు, మూడో తేదీ నుండి నేటి వరకు శిక్షణా తరగతులకు గైరాజు అయిన బూతులు అధికారులకు ఈనెల 14వ తేదీ సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని గైరాజరైన వారు తప్పకుండా ఆ కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మాలతి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, రెవిన్ ఇన్స్పెక్టర్ రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించిన అధికారులు...



**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల జాబితా ఉండాలి ఎంపీడీవో దామోదర్...**
**చిన్న శంకరంపేట**
**జులై 11 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చిన్న శంకరంపేట ఎంపీడీవో దామోదర్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బందితో కలిసి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో ఇంటింటా తిరుగుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు సూచించారు, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ట్యాంకులలో నిలువున్న నీరును తొలగింప చేశారు, నీరు నిల్వ ఉండడం వలన డెంగ్యూ దోమలు ప్రబలడంతో ప్రజలు రోగాల బారిన పడతారని ఎట్టి పరిస్థితుల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, వర్షాకాలంలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు, పాత టైర్లలో కానీ ట్యాంకులలో కానీ ఎట్టి పరిస్థితిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యాదగిరిరావు, పంచాయతీ ఈవో ప్రదీప్, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్లు లలిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండల్ గోధుమ కుంటలో జీనియ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం



**కీసర జులై 11 (మన వార్త ప్రతినిధి)**
మేడ్చల్ జిల్లా కీసర మండలంనాగారం పురపాలకసంఘ పరిధిలోని గోదుమకుంట వార్డు ఆఫీస్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళిక క్రమంలో 40వ రోజు జీనియ హాస్పిటల్ ఈ.సి.ఐ.ఎల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ హెల్త్ క్యాంప్లో నాగారం పురపాలకసంఘ సానిటేషన్ సిబ్బంది సహా 100 మందికి పైగా గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరంలో కంటి పరిక్ష, దంత పరిక్ష, ఇసిజి, షుగర్, బ్లడ్ ప్రెజర్ తదితర పరిక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించారు. అంతేకాక, అవసరమైన మందుల పంపిణీ కూడా జరగడంతో స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. మరియు నాగారం పురపాలకసంఘ పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో నిత్యం పాల్గొంటూ, కొత్తగా గుర్తించిన పనులను వివరించి నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ చర్య ద్వారా వార్డు స్థాయిలో అభివృద్ధి పనులు సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ. బాబు, అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మరియు జీనియ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చు...



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**రామాయంపేట**
**జులై 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డు లో డిఎంహెచ్వో డాక్టర్ శ్రీరామ్ మున్సిపల్ అధికారులతో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర చటంతో పాటు, సీజనల్ వ్యాధులను కట్టడి చేసేందుకు, సమాంతరంగా తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను పాటించేందుకు ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించటానికి చర్యలు చేపట్టామన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్, మురుగు కాల్వలు, మురుగునీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేస్తున్నారని దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, స్థానిక తహశీల్దార్ రజనికుమారి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, వార్డు ఆఫీసర్ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## విత్తనం, ఎరువులు వేసే చేతితో నడిచే యంత్రం క్షేత్ర ప్రదర్శన...



**-కూలీల కొరత తీర్చేందుకు యంత్రం ఎంత ఉపయోగపడుతుంది...**

**-ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజు నారాయణ...**

**రామాయంపేట జూలై 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రస్తుత తరుణం లో కూలీల కొరత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీల కొరతను తీర్చడంతోపాటుగా మొక్కకు మొక్కకు నిర్దిష్టమైన సమ దూరంలో విత్తనాలను నాటడానికి మరియు ఎరువులను వేయడానికి చేతితో నడిచేటువంటి విత్తనము మరియు ఎరువులు వేసే యంత్రం పనితీరుపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామానికి చెందిన విశ్రాంత శాస్త్రవేత్త మరియు రైతు రామారావు క్షేత్రంలో సీడ్ కం ఫెర్టి డ్రిల్ సహాయంతో నేల చిక్కుడు విత్తనం వేసే విధానాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా నిర్దిష్టమైన దూరంలో మొక్కకు మొక్కకు మధ్య సరైన దూరంలో విత్తనం వేయడం ద్వారా మొక్క యొక్క పెరుగుదల వలన పంట దిగుబడి పై దిగుబడి పై సానుకూల ప్రభావంతో పాటుగా చీడపీడల సమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని, అదేవిధంగా ఆరుతడి పంటలను వ్యవసాయ కూలీల ద్వారా నాటిన విధానం కంటే ఈ యంత్రం ద్వారా వేగంగా విత్తనాలు వేసే అవకాశం ఉందనీ తద్వారా వ్యవసాయ కూలీల కొరతను కొంతవరకు అధిగమించే అవకాశం ఉందన్నారు, కావున రైతులు ఆరుతడి పంటలైనటువంటి మక్కజొన్న, జొన్న, కంది, మినుము ,పెసర వంటి విత్తనాలను ఈ యంత్రం ద్వారా వేయవచ్చని అదేవిధంగా విత్తనంతో పాటుగా సమకాలంలో ఎరువులను కూడా వేసే సౌలభ్యం కలుగుతుందని, తద్వారా ప్రారంభ దశలో మొలకెత్తిన విత్తనానికి రసాయన ఎరువులు సమపాళ్లలో అందడం ద్వారా మొక్క పెరుగుదల పై సానుకూల ప్రభావం చూపడం ద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో రైతుతోపాటుగా వ్యవసాయ విస్తరణ అధికారులు సాయికృష్ణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు



**-జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు...**

**-విద్యార్థిని విద్యార్థులకు యూనిఫా బూట్లు,బుక్ మెటీరియల్స్ అందజేత...**

**గజ్వేల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్,బి ఆర్ ఎస్ పార్టీ,నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఎన్ సీ సంతోష్ అభిమానులు బారీ గజమాల, ముత్యాల హారం వేసి కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎన్ సీ సంతోష్ జన్మదినం సందర్భంగా మానవత్వం చాటుకున్నారు,ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్,బూట్లు, బుక్ మెటీరియల్స్ అందజేశారు, కబడ్డీ క్రీడాకారిణి రాణి నేషనల్ కబడ్డీ పోటీల్లో సెలెక్ట్ అయిన సందర్భంగా ఆమెకు 5000,రూపాయలు, ఆటో కార్మికుడు యూసుఫ్ కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులకు 5000,రూపాయలు,అలాగే ప్రజ్ఞాపూర్ అంగన్వాడి పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు, ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముకులు, వివిధ సంఘాల నాయకులు అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ నా మీద అభిమానంతో ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సేవ చేయడంలో తృప్తి ఉ ంటుందని ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పాటుపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని, అందరి ఆశీస్సులు మాపై ఉండాలని ఆకాంక్షించారు,

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 మనవార్త ప్రతినిధి)**

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల కేంద్రంలఏ ఐ వై ఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్) సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ మాట్లాడుతూకార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్రప్రభుత్వంపై నిరసనగ చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారుతెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న తరుణంలో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామని డిమాండ్ చేశారుఏ ఐ వై ఎఫ్ జాతనగర్ మండల అధ్యక్షులు అజ్మీరా కళ్యాణ్ గారు,దారావత్ నరేష్ , భూక్య చక్రవర్తి భూక్య నరేష్ గారు,బానోత్ దేవేందర్, అజ్మీరా సురేష్, భూక్య గణేష్, బోడ హర్ష, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలం



**గజ్వేల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన శేరిపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాయిత రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ సాధించుకున్న ఘనత సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. చారిత్రాత్మక నిర్ణయాలతో పిఆర్టియు సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలు పరిష్కరించుకుంటుండగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల పోస్టుల మంజూరి సాధించి మొనగాడి సంఘంగా పేరు తీర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 72 వేల మంది సభ్యులతో పటిష్టంగా ఉన్న పీఆర్టీయూ ఎలాంటి బేషజాలు, పట్టింపులకు పోకుండా ప్రభుత్వానికి ప్రాదినిత్యం చేస్తూ ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు గుర్తు చేశారు. అయితే 30 శాతం పిఆర్సి సాధించగా, త్వరలోనే చక్కటి పిఆర్సి దక్కరున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా సంఘ బాధ్యులకు దృష్టికి తేవాలని కోరారు. మహిళ ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చైల్డ్ కేర్ లీవులు సాధించగా, హెచ్ఆర్ఏ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గజిటెడ్ హోదా, ఇంగ్లీష్, సైన్స్ పోస్టుల భర్తీ, 5 క్యాజువల్ లీవులు తదితర సాధించి ఉపాధ్యాయుల్లో భరోసా, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర సంఘ బాధ్యులు ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తుండగా, సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘం బాగుంటేనే చక్కటి ఫలితాలు పొందుతారని తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టి అభ్యర్థి మహేందర్ రెడ్డి ఓటమి తమను బాధించగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని అన్నారు. సమస్యలు పరిష్కరించే సత్తా పిఆర్టియుకు మాత్రమే ఉందనే భరోసాను ఉపాధ్యాయుల్లో కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, రాష్ట్ర, మండలాల విద్యాధికారులు సునీత, ఉదయ భాస్కర్, జిల్లా సంఘ నేతలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా పదవీ విరమణ పొందుతున్న కాయిత రమాదేవిని పిఆర్టియుతోపాటు వివిధ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అఖిల భారత యువజన సమైక్య నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 మనవార్త ప్రతినిధి)**

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల కేంద్రంలఏ ఐ వై ఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్) సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసనగ చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న తరుణంలో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామని డిమాండ్ చేశారు.ఏ ఐ వై ఎఫ్ జాతనగర్నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్ ) నాయకులు.

## మొబైల్ ఫోన్ అందజేత.. పోలీసులకు కృతజ్ఞతలు



**మల్యాల, జులై 11(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన బోదాసు కవిత మొబైల్ ఫోన్ ను ట్రాక్ చేసి వెతికి పట్టుకున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈనెల 7న రాజారం నుంచి జగిత్యాలకు బైక్ పై వెళు తుండగా మార్గమధ్యలో తన ఐక్యు మొబైల్ ఫోన్ పడిపోయిందని ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి ఫోన్ను ట్రాక్ చేసి పట్టుకొని ఫిర్యాదురాలికి అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎస్సై నరేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడికి సన్మానం



**మల్యాల, జులై 11(మన వార్త ప్రతినిధి)**

మల్యాలకు చెందిన గాండ్ల వేణుగోపాల్ ఇటీవల జరిగిన జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ కాలనీకి చెందిన ముస్లిం మత పెద్దలు శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు. పలు సమస్యలతో సతతమవుతున్న జిల్లాలోని జర్నలిస్టులకు అండగా నిలవాలని, దానికి తోడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి, మంత్రి,మరియు భూదాతల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జగిత్యాల జిల్లా: జూలై 11 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

బుగ్గారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంపీడీఓ, తాసిల్దార్ భవనాల నిర్మాణానికి సహకరించిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి భవనాలకు భూమిని దానం చేసిన కీర్తిశేషులు శ్రీ జీ.వి. సదాశివరావు గారికిధన్యవాదాలు తెలుపుతూ బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గారి ఆధ్వర్యంలో ఈరోజు స్లాబ్ పోస్తున్న సంధర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దానవేణి శంకర్,మాజి సర్పంచ్ లు మసర్తి రాజిరెడ్డి, తాంద్ర సత్యనారాయణ రావు,కొండపల్లి సంతోష్ రావు, మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ లు జంగ శ్రీనివాస్, తడేపు లింగన్న, నగునూరి పెద్ద రామగౌడ్, దసర్థి పోషన్న,రాజేశం, పల్లెర్ల భూమయ్య,బొద్దుల లక్ష్మణ్,గుర్రాల గంగారాం, నగునూరి వెంకన్న,ఆకుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాల మహోత్సవాలు



**జగిత్యాల జిల్లా: జులై 11 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు, పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పోతరాజు వేషాలు, అమ్మవారి వేషధారణతో ఉన్న చిన్నారులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్స్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు – రజిత, జె. హరిచరణ్ రావు – మౌనిక, బి. హరిచరణ్ రావు, బి. అజిత, జె. రాజు, కె. కిషన్, రవళిలతో పాటు గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్ ఉపాధ్యాయులు పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు



**మల్యాల, జులై 11(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో వసంతకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేస్తే, విద్యార్థులు మరింత చదువుపై దృష్టి పెట్టి ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. వినతి సమర్పించిన వారిలో దొంతర వేణి శేఖర్, గుడిసె అలంకార్, శివ, ఉపేంద్ర, వెంకటసాయి, దీపక్, మనోజ్ అబ్దుల్ తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



**వేములవాడ , జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణంలో ఘనంగా,అత్యంత వైభవంగా బోనాల పండుగ జరుపుకున్నాము. పిల్లలు తెలంగాణ సాంప్రదాయాల కనుగుణంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకున్నారు. పిల్లలు వారి వారి వేషధారణలో అమ్మవారు, పోతు రాజుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ సంతోషం వ్యక్తం చేసినారు. డైరెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప , కటాక్షములు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాలల జోనల్ మేనేజర్ సంపత్ కుమార్ మరియు పాఠశాలల ప్రిన్సిపల్ ,విద్యార్థిని విద్యార్థులు, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు



**గజ్వేల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు శుక్రవారం హైదరాబాద్ లో ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అలాగే వారు త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

## వ్యవసాయ పొలాలకు దారి చూపండి



**-తహసిల్దార్ మాలతికి వినతి పత్రం అందజేసిన రైతులు..**

**చిన్నశంకరంపేట జూలై 11(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్నశంకరంపేట మండలంలోని మదూరు గ్రామ శివారులో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు దారిని చూపాలని శుక్రవారం రైతులు తహసిల్దార్ మాలతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ పొలాలకు గతంలో బాట ఉండేదని ఓ రియాల్టర్ బాటకు అడ్డుగోడలు ఏర్పాటు చేసి అంతరాయం కలిగించడం జరిగిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే రైతులం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ట్రాక్టర్ యంత్రాలు, రైతులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది అన్నారు. అడ్డుగోడను తొలగించి పంట పొలాలకు దారి చూపాలని తహసిల్దార్ కు రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ దారిని పరిశీలించి, విచారించిన అనంతరం న్యాయం చూద్దామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు లింగం గౌడ్, శంకర్, నాగరాజు, సత్యనారాయణ, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాహాయం అందచేసిన కోలకాని సత్యం



**కొడిమ్యాల:జులై 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండలం లోని పోతారం. గ్రామంలో ఇటీవల మదుగుల శేఖర్. హార్ట్ ఎటాక్ తో మృతి చెందగా, వారి కుటుంబాన్ని కోలకాని సత్యం పరామర్శించారు. అనంతరం మృతుడు కుటుంబానికి 25 కేజీల బియ్యం ,ఒక వెయ్యి రూపాయల నగదును అందజేశారు. కుటుంబ సభ్యులు సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, గంగాధర్,టి అంజయ్య. సుధాకర్. రాజు. కరుణాకర్. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు..**

**పెబ్బేరు.జూలై11 (మన వార్త ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్,కు ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు జూలై10 అని మార్కెట్ చైర్మన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు అన్నారు.గురువారం రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట బాధ్యత చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది పొందుతారన్నారు. రాజ్యాంగ రక్షణ బీసీలకు లేదని ఆలోచన ఉన్న సమయంలో ఇప్పుడు అలాంటి భావన తొలగిపోవడానికి ఆస్కారం ఏర్పడిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ ఎంపీపీ వెంకటరమణ,కావలి.గోవిందునాయుడు.సురేందర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్ మోతె రాములు,భాను ప్రకాష్ రెడ్డి,దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,బూరమోని రాములు యాదవ్,వినయ్ కుమార్,సత్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి,అక్కమ్మ, బాపనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటు కొరకు భూమి పూజ



**గంభీరావుపేట. జూలై 11 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండలం రాజన్న సిరిసిల్ల ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటు కొరకు భూమి పూజ జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు .విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చందనం గోపాల్ చారి, ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి,మండల ప్రెసిడెంట్ వేణుగోపాల్ చారి, ఉపాధ్యక్షులు రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్, కోశాధికారి ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు మిట్టపల్లి సత్యమ్మ,మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్, జాతీయ యాదవ సంఘం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్, బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి, బండ రమేష్, మండల మనమయ సంఘ సభ్యులు ప్రభాకర్, శ్రీనివాస్ , పందిరి, లింగం, సతీష్, నర్సింలు, లక్ష్మీనారాయణ, భాస్కర్ శ్రీనివాస్, రాజారామ్ బాల కిష్టయ్య, నరేష్, బ్రహ్మచారి, రాజారాం మండలం మనుమయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



**వేములవాడ , జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు(తూర్పు వాడ)కులస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా మత్తడి పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు %ഽ% బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి %ഽ% మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, మారం,కుమార్,నీలం శేఖర్,జోగిని శంకర్, కొండ నర్సయ్య, కొండ కనకయ్య%ഽ% లైశెట్టి మల్లేశం, పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు గోస్కుఆల రవి,%ഽ%కొమురయ్య, ఐలవేని రాజేందర్,రవి,తిరుపతి, పోతు అనిల్,రాకేష్,వేణు,సాయి, విజయ్ యాదవ్, రామతీర్థం వెంకన్న,మల్లేశం, వాసాల శ్రీనివాస్, బాలయ్య,కుమార్ తదితరులు.

## మార్కెట్ హమాలి భవనానికి భూమి పూజ



**- కొన్నూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం..**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి..**

**దేవరకద్ర,జులై11(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా మదనాపురం మార్కెట్ యార్డ్ లో హమాలి సంఘం భవన నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం: కొన్నూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్, వాల్ ఫెన్సింగ్ మరియు సీ.సీ.టీ.వీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్ని, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బీసీలను మోసగించిన కాంగ్రెస్...



**- ఆర్డినెన్స్ కంటే గెజిట్ నోటిఫికేషన్ కే చట్టబద్ధత...**

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్...**

**దేవరకద్ర,జులై11(మన వార్త ప్రతినిధి)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తుందని అమలుకు సాధ్యం కాని విధంగా 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ కు క్యాబినెట్ మీటింగులో నిర్ణయించడాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ తప్పు పట్టాడు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ... స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని అందుకే మొదటి నుంచి కులగణనలో కూడా శాస్త్రీయతను పాటించకుండా ఎన్నికల నిర్వహణపై దాటవేత ధోరణిని అవలంబిస్తోందన్నాడు. ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే అసెంబ్లీ మరియు మండలిలో బిల్లు ఆమోదం పొందగానే గవర్నర్ ఆమోదింపజేసుకొని గెజిట్ తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించేది కానీ ఏడాదిపాటు ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ఇపుడు ఆర్డినెన్స్ తెచ్చి కోర్టుల్లో వీగిపోయేలా చేసే కుట్రకు మరోసారి తెరలేపింది అని శ్రీనివాస్ సాగర్ అన్నాడు.బీసీ సంక్షేమం,రాజకీయ,విద్య,ఉద్యోగ ప్రయోజనాలను పరిరక్షించాలంటే 9వ షెడ్యూల్ మాత్రమే శరణ్యమని అన్నారు. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చిందని,సెక్షన్-9 ప్రకారం బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు.ఆ తర్వాత 2018 జూన్ లో స్థానిక సంస్థలన్నింటిలోనూ బీసీలకు 34% రిజర్వేషన్ అమలుచేస్తూ జీవో 396ను జారీ చేసిందని తెలియజేస్తూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించి పోతున్నాయని పేర్కొన్నారు. హైకోర్టు ఈ జీవోను కొట్టేసిందని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.దీనిపై అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా, కోర్టు ఆమోదించలేదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకొచ్చే ఈ విధమైన ఆర్డినెన్సు కోర్టులో నిలబడవు అని శ్రీనివాస్ సాగర్ అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని తీసుకెళ్లి పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తెలిపిన తర్వాత 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో గతంలో అధికారంలోకి రావడానికి బీసీలు ఏ విధంగా కృషి చేశారో ఇప్పుడు మీ అధికారాన్ని దూరం చేసేందుకు కూడా అంతే విధంగా బీసీ సమాజం మొత్తం ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, డిస్టిక్ క్లబ్ మాజీ జాయింట్ సెక్రటరీ మాద్దూరి కృష్ణ, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు సి.మహేందర్, బీసీ జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ ,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాదు

**హనుమకొండ జులై 11(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు.సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ ఆర్డినెన్స్ ద్వారా బీసీలకి 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు అని అభిప్రాయపడినారు.ఆర్డినెన్స్ ప్రకారంగా రిజర్వేషన్ల పరిమితి 50 శాతం కంటే ఎక్కువగా ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా అలాగే గతంలో లాగా అనేక న్యాయపరమైన చిక్కులు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది కాబట్టి రిజర్వేషన్ల సాధనకి ఆర్డినెన్స్ పరిష్కార మార్గం కాదని అభిప్రాయపడ్డారు.బీసీలకి 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులో అనేక లోపాలు ఉండటమే కాదు రిజర్వేషన్లను సాధించే బలమైన కారణాలను బిల్లులో ప్రభుత్వం పొందుపరచలేకపోవటం వలన రిజర్వేషన్లు సాధించటం అంత తేలికైన విషయం కాదు అని అభిప్రాయపడినారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ ధారబోయిన సతీష్ నూతన కంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన..




**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, జులై 11( మన వార్త ప్రతినిధి ):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు సూచించారు. శుక్రవారం 100 రోజుకా ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, సి.ఎల్.అర్పి మంజుల, శానిటరీ జవాన్లు, అర్పిలు, పలువురు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్ లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం



**-ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట, జులై 11( మన వార్త ప్రతినిధి ):**

తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముఖ్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం



**పెబ్బేరు. జూలై 11 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పెబ్బేరుకు చెందిన శ్రీ వెంకటేశ్వర బార్,రెస్టారెంట్ సభ్యులు ఆలయ కమిటీకి గురువారం లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందని వారి కుటుంబానికి శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర బార్ సభ్యులు మరియు శివ భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు శుక్రవారం గజ్వేల్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు,ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్ సీ సంతోష్ కు శాలువాతో సత్కరించి, యాగగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి స్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ సీ సంతోష్ తాత రాజయ్య, రాజకీయ వారసత్వం , తండ్రి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి అడుగు జాడల్లో నడుస్తూ యువత క్రీడల్లో రాణించాలని వారికి అండగా నిలుస్తూ ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎన్ సీ సంతోష్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**శంకరపట్నం:జూలై 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బండి సంజయ్ జన్మదిన వేడుకల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేసి కేంద్ర మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి బండి సంజయ్ కి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్,కనకం సాగర్,రాసమల్ల శ్రీనివాస్,బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి,నిమ్మశెట్టి సంపత్,కొయ్యడ కుమార్ యాదవ్,చెర్ల శ్రీనివాస్,దాసరి సంపత్,సుదగోని శ్రీనివాస్, పెసరి వీరార్జున్,వడ్లకొండ రాజేందర్,మందాడి జగ్గారెడ్డి, బొజ్జ సాయిప్రకాష్,గూళ్ళ రాజు,అంతం రాజిరెడ్డి,బోడ తిరుపతి రెడ్డి,తనుకు భూపతి, రవిందర్,రంజీత్,కొండల్, భూపతి ప్రసాద్,గొల్లిపెల్లి వెంకటేశం,కనకం కుమార్, శ్రీనాత్,కొండల్ రెడ్డి,అనిల్, రమేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులుగా కొండ దేవయ్య పటేల్

# మరోమారు ఎన్నికల పట్ల బీసీ సాధికారిత సంఘం సన్మానం



**వేములవాడ , జూలై 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం అధ్యక్షులుగా,మరోమారు కొండ దేవయ్య రాష్ట్ర అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఎన్నికైన శుభసంధర్భంగా శుక్రవారం రోజు మధ్యాన్నం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఘనంగా శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో సన్మాన గ్రహీత కొండ దేవయ్య మాట్లాడుతూ,బీసీ లు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో మరియు తదితర రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు సాగడం జరుగుచుండేనని,బీసీల చైతన్యమే లక్ష్యంగా,వారి హక్కుల సాధనే లక్ష్యంగా చేసుకుని బీసీ సాధికారిత సంఘంను బలోపేతం చేయడం జరుగుచుండేనని,త్వరలో రాజకీయాలకు అతీతంగా వేములవాడలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల సదస్సును నిర్వహించనున్నామని,ఇట్టి సదస్సుకు రాజకీయాలకు అతీతంగా బీసీ రాష్ట్ర,కేంద్ర నేతలను ఆహ్వానిస్తామని కొండ దేవయ్య అన్నారు. పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,రిజర్వేషన్ల విషయంలో బీసీ వర్గాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆమోదం నిన్నటి కాబినెట్లో నిర్ణయం జరిగిందని,పంచాయతీ రాజ్ చట్ట 2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తెచ్చుటకు గాను,ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేసి,అసెంబ్లీలో తీర్మానం చేసి, గవర్నర్ ఆమోదంతో స్థానిక సంస్థలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుటకు కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సాధికారిత సంఘం హర్షం ప్రకటించుచుండేనని నరేందర్ అన్నారు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఉన్నదనీ,తమిళనాడు తరహాలో కేంద్ర ఆమోదంతో,9 వ షెడ్యూల్లో చేర్చి,రాజ్యాంగ సవరణ చేస్తేనే 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందని న్యాయ నిపుణులు అంటున్నారని,42 శాతం రిజర్వేషన్ల అమాలుకై అసెంబ్లీ తీర్మానంతో,గవర్నర్ ఆమోదంతో ,రాష్ట్రపతి ఆమోదంకై పంపి 3 మాసాలు అవుతుందని,ఇప్పుడు ప్రభుత్వం అదే బిల్లు మీద ఆర్డినెన్సు తీసుక వస్తామని చెప్తున్నదని,ఒకసారి అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లుకే తిరిగి ఆర్డినెన్సు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణులు చెబుతున్నారని,గవర్నర్ గారే రిజర్వేషన్ బిల్లులను ఆమోదించి రాష్ట్రపతికి పంపిన బిల్లులను తిరస్కరించి,మళ్ళీ ప్రభుత్వం చేసిన ఆర్డినెన్సును ఎలా గవర్నర్ ఆమోదిస్తారన్న చర్చ జరుగుతుందని నరేందర్ అన్నారు. ఏది ఏమైనప్పటికీ చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎవరు కోర్టుకు వెళ్ళినను,న్యాయపరమైన చిక్కులు రాకుండా ,ఎన్నికల ప్రక్రియ నిలుపుదల కాకుండా,రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలను ముమ్మరం చేయాలని పొలాస నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జులై 11( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు. పొనగంటి రవి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ, ఉడుగుల మహేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ బండి సంజయ్ కరీంనగర్ ఎంపీగా రెండు సార్లు గెలిచిన ఆరు సంవత్సరాలలో వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్, ఉప్పల్ రైల్వే బ్రిడ్జి, కరీంనగర్ జిల్లా కేంద్రాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దారు, ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు సానుకూలంగా స్పందించారని, పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి బండి సంజయ్ జమ్మికుంట ప్రజల ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని అకంచించారు. ఈకార్యక్రమంలో ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కంకణాల రమారెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, మోతె స్వామి, ఇటుకల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, కొండ్ల నగేష్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరూపారాణి, కేశ స్వరూప, శనిగరపు రవి, శ్రీవర్తి అఖిల్, గుట్టు రాకేష్, పొన్నగంటి రవికుమార్, ఉడుగుల మహేందర్, ఎనమనగండ్ల రామస్వామి, కన్నెబోయిన భద్రయ్య, యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్ కుమార్, సిరియాల విజయ్, మల్లాడి సమ్మిరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిన దమ్మాయిగూడ మున్సిపాలిటీ



**కీసర జూలై 11( మన వార్త ప్రతినిధి)**

కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చిర్యాల, కీసర, యాద్గార్‌పల్లి గ్రామాల్లో అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నా, మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడం దారుణమని వారు వాపోతున్నారు. మున్సిపల్ ఖజానాకు భారీగా గండిపడుతున్నప్పటికీ, స్థానిక మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారినా ఈ అక్రమ కట్టడాలు మాత్రం ఆగడం లేదని, కనీసం కొత్తగా వచ్చిన అధికారులైనా చర్యలు తీసుకుంటారని ఆశించిన ప్రతిసారీ నిరాశే ఎదురవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల్లో వేతనాలు తీసుకుంటూ, అది చాలదన్నట్లు లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, వారిపై తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలపై త్వరలోనే చర్యలు తీసుకోకపోతే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై మరియు అధికారులపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కాయకాల్ప అవార్డుకు ఎంపికైన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి




**గజ్వేల్ జూలై 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కేంద్ర ప్రభుత్వం అందించే కాయకల్ప అవార్డులలో సిద్దిపేట జిల్లాకు చక్కని గుర్తింపు లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు రాష్ట్రస్థాయిలో పోటీ నిర్వహించగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ప్రథమ స్థానంలో నిలువగా, గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రెండవ స్థానంలో నిలిచింది. జిల్లా నుండి గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, నంగునూరు, చేర్యాల ఏరియా ఆసుపత్రులు కాయకల్ప అవార్డులకు పోటీపడ్డాయి. వీటిలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచి రూ. 10 లక్షల కాయకల్ప నగదు అవార్డు గెలుచుకుంది. ఆసుపత్రుల నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణ, వైద్య సేవల పెంపు, పరిశుభ్రత, బయో వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో మేలైన సేవలను పెంపొందింప చేయడానికి స్వచ్ఛభారత్ లో భాగంగా కాయకల్ప అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం నగదు అవార్డులను జిల్లా ఆరోగ్య సొసైటీలకు అందిస్తుంది. జిల్లాలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి రూ. 10 లక్షలు, దుబ్బాక ఏరియా ఆసుపత్రికి ప్రోత్సాహక బహుమతి రూ. లక్ష, ఈకో ఫ్రెండ్లీ అవార్డు కింద అయిదు లక్షల నగదు అవార్డు లభించింది. అలాగే హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి ప్రోత్సాహక బహుమతి కింద రూ. లక్ష నగదు అవార్డు లభించిందని సిద్దిపేట డిసిహెచ్ జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. జిల్లాలో మూడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు కాయకల్ప అవార్డులు సాధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, వైద్యులు సిబ్బంది అందిస్తున్న సేవలకు ఈ అవార్డులే ఉదాహరణగా నిలిచాయన్నారు. కాయకల్ప అవార్డుల ప్రోత్సాహంతో జిల్లాలో ఆసుపత్రుల పనితీరును మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా సిద్దిపేట డి సి హెచ్ జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.

## వందలాది మంది పేదప్రజలకు కంటి చూపును అందిస్తున్న



**–నుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం...**

**కల్వకుర్తి.జులై 11 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గ వర్గ మరియు పరిసరప్రాంతప్రజలకోసంఐక్యతఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీరాష్ట్రనాయకులు టాస్క్–సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారిచే.కల్వకుర్తి సి.కె.ఆర్. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలో ఈరోజుతో కంటి పరీక్షల సేవలు ముగియనుండటంతో సుమారుగా 1200 మందికి పైగా ఉచిత కంటి శిబిరానికి హాజరయ్యారు.ఈసందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూనిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి,వారికి కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందిందంతో పాటు కంటి సర్జరీలతో కంటి చూపును అందించాలనేమా ప్రయత్నంలో బాగంగా ఏర్పాటు చేసిన కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందనసంతోషకరమని,ఈరోజు కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని,ఈ ఒక్కరోజేలోనే 1200మందిశిబిరానికిహాజరయ్యారని,800మందికికంటిపరీక్షలునిర్వహించామని,వీరిలో 550 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని,ఈ ఏడు రోజుల ఐ క్యాంప్ కి 6000 మందికి పైగా హాజరవ్వగా,వారిలో 4500 మందికి కంటి సమస్యలు గల వారికి పరీక్షలు చేసి,2800 మందికి పైగా ఉచిత అద్దాలు పంపిణీ చేశామని,కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక అయిన 170 మంది పేషెంట్లో ఈరోజుతో 110 మందికి విజయవంతంగా ఆపరేషన్లుపూర్తిచేశామని,కంటి ఆపరేషన్ల ప్రక్రియ సోమవారం వరకు పొడిగించడం జరిగిందనిఇంత పెద్ద ఎత్తున మా క్యాంప్ సేవలను ఉపయోగించుకున్న నియోజకవర్గ ప్రజానికానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు,యాదయ్య,శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో కంపెనీ ముందు కార్మికుల ఆందోళన




**చేగుంట జూలై 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం వడియారం గ్రామంలోని ఏపీఎల్టీయూసీ లిమిటెడ్ కంపెనీలో యూనియన్ కార్మికులకు వేతన ఒప్పందంలో కంపెనీ యాజమాన్యం మొండి వైఖరి వహిస్తుందంటూ కార్మికులు ఆందోళన దిగారు, లేబర్ కమిషనర్ ముందు ఎన్ని మీటింగ్లు పెట్టిన కంపెనీ యాజమాన్యం చర్చకు రాకుండా గత 15 నెలల నుండి 69 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు, కంపెనీ ముందు కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు, నేటి నుండి శాంతియుతంగా కంపెనీలో టూల్ డౌన్ లో పాల్గొనడం జరుగుతుందని ఇకనైనా అపోలో కంపెనీ మేనేజ్మెంట్ వేతన ఒప్పందం చేయడానికి ముందుకు రావాలని లేకపోతే ముందు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కె నర్సింలు, రాజ్ కుమార్, రామకృష్ణ, ఎన్ శ్రీనివాస్, సురేష్, నవీన్ యాదవ్, పెద్ద కృష్ణ, సునీల్, శీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ తో నానో యూరియా స్ప్రే




**శంకరపట్నం:జూలై11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మెట్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో సంఘం సభ్యుడు ఉప్పుగల్ల మల్లారెడ్డి పంట పొలంలో శుక్రవారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోదాం ఆవరణలో వన మహోత్సవం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి,మానకొండూర్ ఏడిఏ శ్రీధర్,ఏవో వెంకటేష్,సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి,కార్యవర్గ సభ్యులు బోడ సుధాకర్,మాడ రాజిరెడ్డి,బోనగిరి ఐల్లయ్య,సీఈఓ సదయ్య,రైతులు పాల్గొన్నారు.

## జర్పుల రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు137మృతులకుటుంబాలకు

## 5000 రూపాయల చొప్పున 6,85.000 వేలు ఆర్థిక సహాయం

**కడ్తాల్. జులై 11, మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ట్రస్ట్ వ్యవస్థాపకుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ తన కుమారుడిని ట్రస్ట్ సేవల రూపంలో ప్రజలగుండెల్లోచూసుకుంటున్నానని తెలిపారు. ప్రత్యేకంగా బడుగు, బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల మోహాల్లో ఆనందాన్ని చూస్తే తన కొడుకు బతికే ఉన్నాడని అనిపిస్తుందని తెలిపారు.తన కుమారుని పేరు మీద అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తుంటే ఇది తనకు గర్వకారణం అని పేర్కొన్నారు.తన కుమారుడి ఐదో వర్ధంతి సందర్భంగా ఈ ఒక్క రోజే కర్తాల్ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన 137 మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 6 లక్షల 85000 ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల ఆలయ అభివృద్ధికి దృష్టి సారించినట్రస్ట్,గానుగమర్లతండగ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి51,000 విరాళంగా అందించగా, ముదివెన్, రానుంతల గ్రామాల్లో పెద్దమ్మ,తుల్జా భవాని ఆలయానికి చెరో 25 వేల చొప్పున 50,000 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ఈ ట్రస్ట్ సేవలుప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ లు అభిప్రాయపడ్డారు.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,విజయ్ కుమార్, జెడ్పిటిసి విజిత రెడ్డి,అనురాధ పత్య సర్పంచులు యాదయ్య, నరసింహ రవీందర్ రెడ్డి, పూజ దేవా సులోచన,సాయిలు, మాజీ ఎంపిటిసిలు ప్రియా, రమేష్,రంగయ్య, యాదయ్య, లాలయ్య,గోపాల్ నాయక్, డైరెక్టర్ సేవియా నాయక్ మాజీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నియంత్రణపై కలెక్టర్ సమీక్ష సమావేశం...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యువత విద్యార్థులు , ప్రజలు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ డిసిపి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ , ఎక్సైజ్ , డ్రగ్స్ఇన్స్పెక్టర్ , వైద్య , విద్యా , అటవీ , ఆర్టీసీ , సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లా లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.గంజాయి మీద దృష్టి పెట్టి , యువతను , విద్యార్థులను గంజాయి , ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి , ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని , ఎక్కువగా పాఠశాలలు , కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు.ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు , కళాశాలల్లో విద్యార్థిని , విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో లో చదివే పిల్లలకు డ్రగ్స్ పై వ్యాసరచన , చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గంజాయి పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ సంబంధిత అధికారులు అందరూ కార్యచరణ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లా లోని పాఠశాలలు , కళాశాలల్లో , గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి , జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ , జిల్లా అధికారి మనో , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడంతో శుక్రవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , రేవంత్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , మహేష్ కుమార్ గౌడ్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ , మండల పార్టీ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సింగరేణి ఫారెస్ట్ విభాగం అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 (మన వార్తా ప్రతినిధి )**

సింగరేణి లోపనిచేస్తున్న గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సీఎంపిఎఫ్ పాస్బుక్కులను తక్షణమే అప్డేట్ చేసి ఇవ్వాలని సీఎంపిఎఫ్ కార్యాలయం నుండి రిపోర్టులు వచ్చినప్పటికీ సీఎంపిఎఫ్ వివరాలను పాస్బుక్కులలో అప్డేట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి ఫారెస్ట్ విభాగం అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ వద్ద ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా ప్రస్తుతం ఉన్న సింగరేణి ఫారెస్ట్ విభాగం అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల చాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ కమిషనర్ తో దగ్గర చర్చించే గత 15 రోజుల క్రితం సీఎంపిఎఫ్ వివరాలను తెప్పించడం జరిగిందని, వాటిని కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్.పాసుబుక్కులలో నమోదు చేసి ఇవ్వాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని,ఈ విషయంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి అన్ని భాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ బుక్ లో వచ్చి తమకు రాకపోవడం పట్ల తీవ్ర ఆందోళన చెందడానికి ఫారెస్ట్ అధికారులే కారణమని ఆరోపించారు. అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధంగా ఈ సంవత్సరం మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాలు, సీఎంపిఎఫ్, బోనస్, హాస్పటల్ సౌకర్యం, బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించడం తదితర విషయాల గురించి సర్కులర్ ఉన్నప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగాదీనిపైఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు.డి.వెంకటేశ్వర్లు,ఆర్ రాము,కె శేఖర్,విష్ణు,టి రమేష్,షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ కోర్సులు



**–మద్రాస్ ఐఐటి తో భాగస్వామ్యం....**

**ఇల్లంతకుంట జులై 11 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న స్టూడెంట్స్ కు ఆధునిక విజ్ఞానంపై కూడా అవగాహన కల్పించాలని మద్రాస్ ఐఐటీలో కొత్తగా స్కూల్ కనెక్టు ప్రోగ్రాం కొత్తగా ప్రారంభించారని ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలత ఐఐటి మద్రాస్ కు దరఖాస్తు చేయగా జెడ్.పి.హెచ్.ఎస్ ఇల్లంతకుంట హై స్కూల్ భాగస్వామ్యం అయింది అని ఐఐటి మద్రాస్ ఇమెయిల్ నిర్ధారణ చేస్తూ శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయురాలు కు ఈమెయిల్ ద్వారా లేక పంపించన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించాలనే తలంపుతో ఈ కార్యక్రమం సాగనుంది ఆన్లైన్ ద్వారా 2 నెలల పాటు సాగనున్న కోర్సులు ఆగస్టు నుండి ప్రారంభం కానున్నాయి.ఇందులో భాగంగా డిజిటల్ విధానం ద్వారా కోర్సులకు సంబంధించిన పాఠ్యాంశాలను ఐఐటి మద్రాస్ నుండి పంపిస్తారు.వాటిని చదివిన విద్యార్థులు శని,ఆదివారాల్లో ఐఐటి ప్రొఫెసర్ల ద్వారా తమ అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది.కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఎగ్జామ్స్ కూడా నిర్వహించనున్నారు.పాఠశాల దశలోనే విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యపై పరిపూర్ణమైన అవగాహన కల్పించినట్టయితే భవిష్యత్తులో వారు అత్యంత అద్భుతమైన ఆవిష్కరణలు చేయగలుగుతారని భావిస్తున్నారు.ఇందులో భాగంగానే ఈ ఏడాది నుండే ఈ విద్యా విధానాన్ని ప్రారంభించారు.సెంటర్ ఫర్ ఔట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్ (కోడ్) ద్వారా స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ మద్రాస్ ఐఐటి ప్రారంభించింది.ఐఐటి మద్రాస్,స్కెలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలు సంయుక్తంగా డిజిటల్ ప్లాట్ ఫాం వేదికగా పదో తరగతి విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన కోర్సులపై అవగాహన కల్పించనున్నారు.దీనికి ఇన్చార్జి టీచర్గా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రంగా బోధిస్తున్నవుడుత మహేశ్చంద్రను ఐఐటీ మద్రాస్ వారు సూచించడం జరిగింది.ఇకనుండి జడ్.పి.హెచ్.ఎస్.ఇల్లంతకుంట పాఠశాల ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్.రమణారెడ్డి,ఎస్.మధుసూదన్ రావు,ఎం.మంజుల,ఐ.ప్రదీప్ రెడ్డి,ఎం.లత,పి.అనిల్ కుమార్,పి.సునీత,సిహెచ్.పుష్పలత,ఏ. కవిత,పీ.స్వప్న,సి. హెచ్.సంపత్ రావ్,వి. సరిత,ఎన్.సత్తయ్య,ఫయాజ్ మొహమ్మద్,ఎస్.సుజాత దేవి హర్షం వ్యక్తం చేశారు.

# అభయ అరణ్య వన మహోత్సవ పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి అభయ అరణ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అభయారణ్యంలో ఉన్న పార్కును సందర్శించారు. అక్కడే ఉన్నటువంటి బండరాళ్లపై గీసిన చిత్రాలను పరిశీలించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట జూలై 11 మన వార్త ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్న జన్మదినం సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో అతి విశిష్టమైన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ తో పాటు టపాసులు పేల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ జనం కోసం జనంలో నుంచి వచ్చిన జన హృదయ నేత జనం కోసం ప్రాణాలు అర్పించే యోధుడు కరీంనగర్ కాషాయ దళపతి కరీంనగర్ ఛత్రపతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర హోం శాఖసహాయమంత్రి మాన్యశ్రీ బండి సంజయ్ కుమార్ నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజిద్ హుస్సేన్ జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీద ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు గంట అశోక్ రాజు గౌడ్ దేవేందర్ గౌడ్ ఆంజనేయులు సత్యనారాయణ గౌడ్ మండల ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ కార్యదర్శులు మహేష్ యాదవ్ తోక స్వామి దుర్గేష్ యాదవ్ కోశాధికారి గుర్రం నాగరాజు గౌడ్ దేవేందర్ యాదవ్ నర్సింలు బోయాన్నగారి శ్రీనివాస్ ప్రసాద్ నరేష్ రాజు ప్రశాంత్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న సీఎంరేవంత్ రెడ్డికి కృతజ్ఞతలులి



**-యువజన కాంగ్రెస్ నాయకుడు జక్కుల గణేష్ యాదవ్.**

**హసన్ పర్తి జులై 11(మనవార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అకుంఠిత దీక్షతో దేశానికి ఆదర్శంగా రాష్ట్రంలో కుల గణన చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జక్కుల గణేష్ యాదవ్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని కేబినెట్ ఆమోదించడం హర్షనీయమని కొనియాడారు బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చే దమ్ము ధైర్యం లేని బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు అన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిలను బీసీలు భూస్థాపితం చేస్తారని జక్కుల గణేష్ యాదవ్ జోస్యం చెప్పారు.

## జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ చంద్రశేఖర్




**ములుగు జులై 11 మనవార్త**

ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ చంద్రశేఖర్ బాధ్యతలు తీసుకున్నారు.సూపరింటెండెంట్ గా డాక్టర్ చంద్రశేఖర్ రావడంతో జిల్లా ఏరియా ఆసుపత్రి లోనీ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది ఆనందంగా శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ లపై అనుచిత వాక్యలు చేస్తే ఖబడ్దార్



**ఇల్లంతకుంట జులై 11 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని జర్నలిస్టు ఇల్లంతకుంట న్యూస్ వాట్సాప్ గ్రూప్ లో గురువారం రోజున రాత్రి సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టులపై అనుచిత వాక్యలు చేసిన వ్యక్తిపై శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండల జర్నలిస్టులు అందరూ కలిసి పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ కు పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మండల జర్నలిస్టులపై అనుచిత వాక్యలు చేసిన,ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన చట్ట పరంగా చర్యలు తీసుకునేందుకు వెనుకాడబొమని హెచ్చరించారు.అలాగే మండలంలో ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని అన్నారు.అంతే కానీ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు జర్నలిస్టులపై మాట్లాడితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డి,ఐ.జే.యు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మారుపాక అనిల్, టీ.యు.డబ్ల్యూ.జె మండల అధ్యక్షుడు బొల్లం పర్శరాములు,బట్టు శ్రీనివాస్,సలీమ్,గుర్రాల మోహన్, దొడ్ల దేవేందర్,ఏనుగుల మహేందర్,మామిడి కమలాకర్,దయ్యాల సురేష్,కొయ్యడ రాజయ్య,చేరాల రాజు,జంగిటి శ్రీనివాస్,గుండా రవీందర్,మహేష్,న్యాలం చందు,రాజు,జక్కుల శ్రీను,నారాయణ,బండారి శ్రీను,ఆంజనేయులు,బాలయ్,సాయి రెడ్డి,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు విప్లవాత్మక నిర్ణయం




**-రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయానికి హృదయపూర్వక ధన్యవాదాలు...**

**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**


తెలంగాణలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా చారిత్రాత్మకంగా నిలిచిపోయే నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రివర్గం నిన్న తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కేబినెట్ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆమోదించడం బీసీ వర్గాల ఆకాంక్షలకు న్యాయంగా , గౌరవంగా భావిస్తున్నామన్నారు. బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచనలు తెలంగాణలో కార్యరూపం దాల్చుతున్న తీరు గర్వకారణం. బీసీలకు పెద్దపీట వేసే విధంగా పాలనను ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఉన్న ఎస్సీ ఉపవర్గీకరణ , కులగణన , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సబ్బండ వర్గాల , సామాజిక న్యాయపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని , సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీబీ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులను సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ జులై 11(మనవార్త ప్రతినిధి):** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్న ప్రజలకు నిర్వహిస్తున్నటువంటి పరీక్షలలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును అలాగే ఇంకా ఎక్కువ మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ టీబీ హాస్పిటల్ ను సందర్శించారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఎన్ని ఎక్స్ రే లు తీస్తున్నారు,ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందా, ఇప్పటివరకు ఎన్ని ఎక్స్ రే లు తీశారని అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా ప్రస్తుతం 30 నుంచి 40 వరకూ తీస్తున్నామని, ఇప్పటివరకు 220 తీశామని 90 నుండి 100 వరకు తీసే అవకాశం ఉందని కానీ ఒక్కరే రేడియోగ్రాఫర్ అందుబాటులో ఉన్నారని టీబీ ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలుపగా,పీహెచ్సీలలో ఎక్కడైనా రేడియోగ్రాఫర్ ఉన్నట్లయితే టీబీ ఆసుపత్రికి డిప్యూటీ చేయాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న డయాగ్నొస్టిక్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఎక్స్ రే మిషను,అలాగే రోజువారి సామర్థ్యాన్ని అందుబాటులో ఉన్న టెక్నీషియన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం టీబీ చికిత్స పొందుతున్నటువంటి వ్యాధిగ్రస్తులందరికీ ముందుగా ఒక నెల పోషకాహార కిట్ అందించాలని మిగతా చికిత్స కాలంలో కూడా వారికి పోషకాహార కిట్ అందించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ అప్పయ్య,టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు ,టీహబ్ మేనేజర్ కౌముది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బడే నాగజ్యోతి



**ములుగు జులై 11 మనవార్త**

హైదరాబాదులోని మాజీ ఆర్థిక మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు స్వగృహంలో ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మర్యాద పూర్వకంగా కలిశారు.ములుగు జిల్లాలలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి,చుక్క రమేష్ ఆత్మహత్య గల కారణాల గూర్చి,ఏటురునాగరం మండలంలోని రొయ్యూరు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ఆదివాసులు వేసుకున్న గుడిసెలు అటవీ శాఖ అధికారులు కూల్చి వేయడం జరిగింది.అదేవిధంగా ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారి మీద పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని అట్టి విషయాన్ని బడే నాగజ్యోతి, మాజీ జడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావు కలిసి వివరించారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహారం అందజేత..



**-10 లక్షల విలువైన చెక్కు అందించిన కలెక్టర్..**

**ఇల్లంతకుంట జూలై 11 (మన వార్త ప్రతినిధి):**

గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహార చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు.ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు.అనారోగ్య కారణాలతో మరణించాడు.వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ.10, 81,121 చెక్కు వచ్చింది.ఈ సందర్భంగా వెంకటేశం బార్య ముత్యం పద్మకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు.

# ప్రభుత్వ హాస్టలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**-పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలను పెట్టాలి...**

**-వంట వండే వాళ్లు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని పలు ప్రభుత్వ హాస్టల్ పాఠశాలను ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ , గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతిలు కలిసి శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.పిల్లలకు అందించే ఆహార పదార్థాలు వంటగది , స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అపరి శుభ్రతను గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వంట ముడి సరుకులను గాలి వెలుతురు ఉన్న ప్రదేశాలలో భద్రపరచాలని ఈగలు , బొద్దింకలు , ఎలుకలు లేకుండా చూసుకోవాలని , వంట వండేవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని శుభ్రమైన ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని తెలియజేశారు.అదేవిధంగా మార్కెట్ నుంచి తెచ్చుకుంటున్న వంట సామాగ్రి , ముడి సరుకులకు , ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ గుర్తింపు పొందినవిగా ఉండాలని , కుళ్ళిన కూరగాయల గాని ఆకుకూరల గాని తేదీ ముగిసిన వంట ముడి సరుకులను వాడకూడదని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాలు శుభ్రమైనవి , క్వాలిటీతో కూడుకున్నవై ఉండాలని తెలియజేశారు.ఇప్పుడున్న పరిస్థితులను మెరుగు పరుచుకోవాలని ఇంప్రూవ్మెంట్ నోటీసు కూడా వారికి ఇవ్వడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

# ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**శంకరపట్నం:జూలై 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకరపట్నం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,, శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన అంతం బాపురెడ్డి(55) కొత్తగట్టు గ్రామ శివారులోని తన బంధువుకు సంబంధించిన వ్యవసాయ భావి వద్ద మోటార్ ను మరమ్మత్తు చేస్తుండగా అకస్మాత్తుగా కాలు జారీ బావిలో పడిపోయారు.బావిలో పడిన సమయంలో తలకు బలమైన గాయం కావడంతో బాపురెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాద సమాచారం అందుకున్న ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.హుజురాబాద్ అగ్నిమాపక సిబ్బంది తాళ్ల సాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు.మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.కాగా అందరితో మంచి కలివిడిగా ఉండే బాపురెడ్డి మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 42%బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం



**–సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గొర్రె మహేందర్...**

**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి జులై 11(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా ఎల్కుతుర్తి.మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల.అధ్యక్షులు గొడిశాల నరేష్.ఆధ్వర్యంలో. స్థానిక, సంస్థల్లో 42% రిజర్వేషన్ తెలిపినందుకుగాను బీసీ సెల్ అధ్యక్షులు గొడిశాల నరేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి. స్థానిక హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గొర్రె మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ బీసీలకు సమన్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బలహీన వర్గాల కొండంత అండగా ఎనుముల రేవంత్ రెడ్డి మరియు పొన్నం ప్రభాకర్ చేస్తున్నటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు రిజర్వేషన్ల ప్రక్రియ. తరతరాలకు చెరుగని ముద్రగ నిలిచిపోతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## తాళ్లగుట్ట తండా బడి నిర్మాణానికి టీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయాలు



**జులై 11 మన వార్తా ప్రతినిధి**
మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ కి,మరియు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి,కలిసి తాళ్లగుట్ట తండా బడి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాలని కోరిన వెంటనే మా వంతు గా సహాయం చేస్తాం అని ముందుకు వచ్చి వారివంతుగా మాజీ బిఆర్ఎస్ జడ్పీటీసీ వెంకటేష్ 20000.బి.ఆర్.ఎస్. శ్రీనివాస్ రెడ్డి 10000సహాయం చేస్తాం అని ఒప్పుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాండు నాయక్, రతన్ నాయక్, మాజీ వార్డు సభ్యులు రఘు నాయక్,గోపాల్ నాయక్, హార్య నాయక్, తార్య నాయక్,కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా ఆషాడం గోరింటాకు సంబరాలు



**వేములవాడ జూలై 11 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ: వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా ఆషాడం గోరింటాకు సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గోరింటాకును వేసుకోవడం జరిగింది అందమైన గోరింటాకు వేసుకున్న వారికి ప్రధమ, ద్వితీయ,తృతీయబహుమతులను అందజేశారు టీచర్లు విద్యార్థులకు ఆషాడ మాసంలో గోరింటాకు ఉన్న విశిష్టత గురించి విద్యార్థులకు అర్థం చేయించారు గోరింటాకు ధరించడం వలన శరీరం లోని వేడి తగ్గుతుందని ఆషాడ మాసంలో గోరింటాకు ధరించడం వలన శరీరం యొక్కఆరోగ్యం బాగుంటుందని అని ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, టీచర్స్ పాల్గొన్నారు.


## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



**–ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్..**

**ఇల్లంతకుంట జూలై 11 (మన వార్త ప్రతినిధి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కి చట్టబద్ధత కల్పించకుండా కాంగ్రెస్ పార్టీ ఆర్డినేన్స్ తీసుకువస్థామని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ఒక డ్రామా అని ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కోటాకు చట్టబద్ధత కల్పించకుండా ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ నిర్ణయం ఒక డ్రామా అని పేర్కొన్నారు.ఆర్డినెన్సే పరిష్కారమైతే,అసెంబ్లీ తీర్మానమెందుకు చేశారని అన్నారు.బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని,రాష్ట్రపతికి బిల్లును పంపి రాష్ట్రంలో ఆర్డినెన్స్ అంటూ డ్రామా మొదలు పెట్టారు అని అన్నారు,బీసీలకు 42శాతం కోటా అమలు చేయాలంటే రిజర్వేషన్ల మొత్తం 50శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి ఉన్నది,దాన్ని దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి,రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నది.కేంద్రంపై ఒత్తిడి తేకుండా,ఆర్డినెన్స్ అని కొత్త డ్రామా స్టార్ట్ చేసింది.ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు,రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు అని కాంగ్రెస్ పార్టీ ని నిలదీసారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించడం విప్లవాత్మకమైన నిర్ణయం



**యాదాద్రి భువనగిరి, జులై 11(మనవార్త)**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన కేబినెట్ సమావేశం లో బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చేసిన విధానాన్ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ స్వాగతించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ విప్లవాత్మకమైన , చారిత్రకమైన నిర్ణయంతో యావత్ తెలంగాణ పద్మశాలి సమాజానికి పిలుపు ఇస్తూ రాష్ట్రంలో ప్రతి గ్రామ గ్రామాన పద్మశాలి చేనేత కార్మిక లోకం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి మన పద్మశాలి జాతి ఉన్నతిని తెలియ చేయాలని కోరారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి సంఘాల నాయకులు జాతిని చైతన్యం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కూడా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పర్యటించి జాతిని జాగృతం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ప్రకటించారు. ఇది మనకు మన కులానికి మంచి అవకాశం దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డు మెంబర్లు మొదలుకొని సర్పంచులు , ఎంపీటీసీలు , జెడ్పీటీసీల వరకు అవకాశం ఉన్న ప్రతి చోట పోటీలో నిల్వాలని ఆయన పద్మశాలి జాతికి పిలుపునిచ్చారు. జాతిని చైతన్యం చేసే విషయంలో వర్గ వైషమ్యాలు లేకుండా కృషి చేయాలని పద్మశాలి నాయకులను తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు వెంట బాలరాజు నేత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి



**–లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయి..**
**–ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు సూచించిన కలెక్టర్..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకుంటే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం రోజు తుర్కపల్లి మండలం కోనాపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్లు నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. స్లాబ్ దశ పూర్తి అయిన వారి మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని తదుపరి తొందరగా గృహప్రవేశం చేసుకోవచ్చన్నారు. గ్రామంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని , లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలని తహసిల్దార్ కు ఆదేశించారు. గ్రామంలో మేస్త్రీలు లబ్ధిదారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయకుండా కమిటీ నిర్ణయించిన రేట్లు తీసుకొని ఇంటి నిర్మాణ పనులు చేయాలన్నారు.పంచాయతీ కార్యదర్శి , ఇందిరమ్మ ఇండ్ల ఏ.ఈ లు రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు వెంటనే ఫోటో లు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరెపల్లి



**ఇల్లంతకుంట జూలై 11 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యం.డి జమల్ తండ్రి నసీరుద్దీన్ ఇటీవల మృతి చెందగా శుక్రవారం రోజున మానకొండూరు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పసుల వెంకటీ,అంతగిరి వినయ్ కుమార్,బదుగు లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**–జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**
**–జనాభాను దృశ ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాలి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జనాభా పెరుగుదల వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ ప్రోత్సహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి నుండి భువనగిరి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటికే భారతదేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని , దాదాపుగా 150 కోట్ల మంది ప్రజలతో భారతదేశం ముందుందన్నారు. ఈ విధంగా జనాభా పెరుగుట వలన మానవుల అవసరాలకు కావలసిన అనేక మైనటువంటి వనరులను సమకూర్చలేక భారతదేశం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. విద్య , ఉద్యోగం , ఉపాధి , గృహం , ప్రకృతి పరమైనటువంటి వనరులను సమకూర్చుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు జనాభా పెరుగుట వలన కలిగే ఇబ్బందులను తెలియజేస్తూ ప్రజలలో ఒక అవగాహన కల్పించి జనాభా నియంత్రణకు కృషి చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్ మాట్లాడుతూజనాభా పై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరూ ముఖ్య పాత్ర పోషించాలని , జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలు గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్క సంతానంతో కుటుంబ నియంత్రణకు ప్రజలను ప్రోత్సహించాలని , స్పేసింగ్ మెథడ్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి వారికి మోటివేషన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పాండు నాయక్ , ప్రోగ్రామ్ ఇంచార్జి డాక్టర్ యశోద , ప్రోగ్రాం అధికారులు , హెల్త్ ఎడ్యుకేటర్స్ , ఎం.పి.హెచ్.ఓ లు , సూపర్వైజర్లు , ఆరోగ్య కార్యకర్తలు , ఆరోగ్యశాఖ సిబ్బంది , ఆశా కార్యకర్తలు , నర్సింగ్ విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**వేములవాడ జూలై 11 ( మన వార్త ప్రతినిధి)**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1540 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా రాపల్లి శ్రీధర్ అందించిన సహకారంతో కేక్ కట్ చేసి ట్రస్టు సభ్యులు బండి సంజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు కేకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు,మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, రాపల్లి శ్రీధర్, నామాల శేఖర్, చిలివేరి బాబు, వెంకన్న, వాసం మల్లేష్ యాదవ్, జవ్వాజి రాజశేఖర్, కటకం శ్రీనివాస్ మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 11 / మన వార్త జిల్లా ప్రతినిది**, డయేరియా నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, డయేరియా పై విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో వైద్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా వైద్య ఆరోగ్య , మున్సిపల్ కమిషనర్లు , శిశు సంక్షేమ , పంచాయతీ , విద్య , వెల్ఫేర్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు చేపడుతున్న డయేరియా ప్రచారం విస్తృతంగా చేపట్టాలని , ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో , సబ్ సెంటర్లలో , పిహెచ్సి లలో , జిల్లా స్థాయిలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు , అంగన్వాడి సెంటర్లో , హాస్టల్లో చదివే విద్యార్థులకు , డయేరియా పై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కొని తినాలని చెప్పాలన్నారు. స్కూల్స్ మధ్యాహ్నం భోజనం వండేవారు , హాస్టల్స్ లో భోజనం వండేవారు శుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. అంగన్వాడి సెంటర్లో , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ , జింక్ టాబ్లెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో 0–5 సంవత్సరాలలోపు బాలలు జాగ్రత్తగా చేతులు కడుక్కోవాలని అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి సెంటర్లో ఆశ , ఏఎన్ఎం లతో వెళ్లాలని , ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ త్రాగించాలని , జింక్ టాబ్లెట్లు వాడాలని తెలియ జెప్పాలన్నారు. జిల్లాలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింగరావు , పంచాయతీ అధికారి సునంద , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

